అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నా..

- 'ఖమ్మం పార్లమెంట్' బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు
- ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో గెలుస్తున్నాం: వద్దిరాజు

ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి

మామిళ్లగూడెం/ , మే 13: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నానని బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని కవిత కళాశాల పోలింగ్ బూత్‌లో నామా, అతడి కుటుంబ సభ్యులు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పోలింగ్ జరిగిన తీరును బట్టి చూస్తే ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అర్థమవుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలే తనను గెలిపిస్తాయని అన్నారు.

పోలింగ్ సరళి పరిశీలన..

కాగా, జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పరిశీలించారు. పోలింగ్ సరళి గురించి అడిగి తెలుసుకున్నారు. పలు కేంద్రాల్లో ఓటర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఫోన్‌లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు.

రెండు స్థానాల్లో గెలుస్తున్నాం: వద్దిరాజు

ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలువబోతున్నారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. ఖమ్మంలోని పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అజయ్

కాగా, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులు ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి గుండెపోటుతో మృతి

పోలూరి శ్రీకృష్ణ (ఫైల్)

అశ్వారావుపేట టౌన్, మే 13 : ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి గుండెపోటుతో మృతిచెందిన ఘటన అశ్వారావుపేట మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఖమ్మానికి చెందిన పోలూరి శ్రీకృష్ణ (50) భద్రాద్రి కొత్తగూడెంలోని జడ్పీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. పార్లమెంట్ ఎన్నికల విధుల్లో భాగంగా అశ్వారావుపేట నెహ్రూనగర్ పోలింగ్ బూత్‌లో అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం 9:45 గంటల సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో అనుమానం వచ్చి వెంటనే పోలింగ్ బూత్ పక్కనే ఉన్న ప్రభుత్వాస్పత్రికి వెళ్లాడు. అక్కడి వైద్యులు శ్రీకృష్ణకు ప్రథమచికిత్స అందిస్తుండగానే అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వైద్యసిబ్బంది ఆక్సిజన్ అందిస్తూ సుమారు గంటపాటు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మృతిచెందాడు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది

నల్లగొండ, మే 13: వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 69 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా.. అందులో ఈ నెల 10న ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 63 మంది అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల యంత్రాంగం అంగీకరించింది. వారిలో 11 మంది సోమవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

మేడిదపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి

తిరుమలాయపాలెం, మే 13: మండలంలోని మేడిదపల్లిలో సోమవారం సాయంత్రం బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వర్గీయులు దాడికి పాల్పడడంతో ముగ్గురుకి గాయాలయ్యాయి. బీఆర్ఎస్‌కు చెందిన వరిగడ్డి వీరన్న, బండ్ల రమేశ్, బండ్ల నవీన్‌లకు గాయాలు కాగా వీరిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగింది. సాయంత్రం 4:30 గంటల సమయంలో బీఆర్ఎస్ కార్యకర్త వరిగడ్డి వీరన్న దమ్మాయిగూడెం వెళ్తుండగా కాంగ్రెస్‌కు చెందిన ఇందుర్తి శ్రావణ్ ఘర్షణకు దిగడంతో ఇరువర్గాలవారు అక్కడికి చేరుకొన్నారు. కాంగ్రెస్ వర్గీయులు బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడిచేసి కొట్టారు. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురుపై బీఆర్ఎస్ వర్గీయులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ప్లస్ 2లో 'హార్వెస్ట్' విద్యార్థుల ప్రభంజనం

ప్రతిభ చూపిన ప్లస్2 విద్యార్థులతో హార్వెస్ట్ బాధ్యులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 13: సీబీఎస్ఈ సోమవారం ప్రకటించిన ప్లస్ 2 (12వ తరగతి) ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. జిష్ణుష్ కృష్ణప్రసాద్ 495 మార్కులు, రాజ్‌వర్ధన్ 494, సాయి సుజయ్ 485, పునీత్ 481, జశ్వంత్ 480, లిఖిత్ సాయి 475, ప్రణయ్‌సంజన్ 470 మార్కులు సాధించినట్లు వివరించారు. 450కి పైగా 26 మంది, 400కి పైగా 83 మంది సాధించినట్లు చెప్పారు. 225 మంది పరీక్షలకు హాజర్వగా నూరుశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈతకు వెళ్లి బావిలో మునిగి యువకుడి మృతి

కారేపల్లి, మే 13: స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి యువకుడు బావిలో మునిగి మృతిచెందిన ఘటన కారేపల్లి మండలం మాదారంలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మాదారం గ్రామానికి చెందిన తాటి కృష్ణ, సుశీల దంపతుల కుమారుడు తాటి సంతోశ్ (25) సోమవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి మాదారం–గోవింద్ తండా వెళ్లే దారి సమీపంలో కుంట పక్కన బావిలో ఈత కొడుతున్నాడు. ఈత కోసం బావిలో దూకిన సంతోశ్.. మునిగిపోయి పైకి తేలలేదు. పక్కనే ఉన్న స్నేహితులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి సంతోశ్‌ను బయటకు తీయగా అప్పటికే మృతిచెందాడు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'పార్లమెంట్'కు పోటెత్తారు

సత్తుపల్లి టౌన్‌లో..

కూసుమంచిలో..

సత్తుపల్లిలో..

వృద్ధుడిని ఎత్తుకొని వస్తున్న గ్రామస్తులు

పెనుబల్లిలో..

పెనుబల్లిలో..

- లోక్‌సభ ఎన్నికల కోసం తరలివచ్చిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల వద్ద ఎడతెగని బారులు
- మండుటెండలోనూ పొడవాటి క్యూ లైన్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- వృద్ధులు, మహిళలకు ఆకర్షణీయ కేంద్రాలు
- పటిష్ఠ భద్రత మధ్య ప్రశాంతంగా పోలింగ్

పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఖమ్మం జిల్లా ఓటర్లు పోటెత్తారు. విద్య, ఉద్యోగం, ఉపాధి వంటి అవకాశాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లిన వారు కూడా ముందుగానే సొంతూళ్లకు చేరుకున్నారు. అందరూ కలిసి సోమవారం ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. దీంతో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఎడతెగని బారులు కన్పించాయి. మధ్యాహ్నం వేళ మండుటెండలోనూ పొడవాటి క్యూ లైన్లు దర్శనమిచ్చాయి. ప్రజాప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సహా ప్రముఖులందరూ తమ తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు వచ్చి సిరా చుక్కను చూపించారు. వృద్ధులు, మహిళల కోసం పలు చోట్ల ఏర్పాటుచేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మోడల్ పోలింగ్ కేంద్రాలకు వచ్చిన మహిళా ఓటర్లను ఎన్నికల సిబ్బంది పూలతో ఆహ్వానించారు. గ్రీన్ కార్పెట్‌తో స్వాగతం పాలికారు. ఆయా పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలతో అలంకరించారు. అక్కడి పోలింగ్ సిబ్బంది కూడా ప్రత్యేకమైన ఏకరూప దుస్తులు ధరించి విధులు నిర్వహించారు. మొత్తంగా పటిష్ఠ భదత్రా ఏర్పాట్ల మధ్య పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాగా, కొన్ని చోట్ల సాయంత్రం 6 గంటల వరకూ క్యూలో ఉన్న వారిని అధికారులు ఓటింగ్‌కు అనుమతించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే వరకూ పోలింగ్ కొనసాగింది. ప్రతి పోలింగ్ బూత్‌నూ వెబ్ కాస్టింగ్‌కు అనుసంధానం చేసిన ఉన్నతాధికారులు.. జిల్లా కేంద్రం నుంచి పోలింగ్‌ను పర్యవేక్షించారు.

ఖమ్మం పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్

సిరా చూపిస్తున్న పొంగులేటి..

సిరా చూపిస్తున్న భట్టి దంపతులు

ఖమ్మంలో ఓటు వేసిన ట్రాన్స్‌జెండర్లు

కూసుమంచిలో పోలీసుల పర్యవేక్షణ..

కేంద్ర బలగాల పహారా..

రఘునాథపాలెంలో ఓటు వేసేందుకు పెద్ద సంఖ్యలో బారులు తీరిన ఓటర్లు

పోలింగ్ స్టేషన్‌లో ఓటరు సహాయ కేంద్రం..

చంటిపాపతో ఓటు కోసం..

భైరవునిపల్లిలో మహిళలతో నామా సోదరుడు కృష్ణయ్య

సిబ్బందికి సూచనలిస్తున్న ట్రైనీ ఐపీఎస్

పోలింగ్ కేంద్రం వద్ద వైద్య శిబిరం

ఓపిక చేసుకొని వస్తా.. ఓటేసి వెళ్తా..

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల సత్తా

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 13: సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)కు సంబంధించిన టెన్త్ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని ప్రైవేట్ స్కూల్స్ అత్యధిక మార్కులతో అదరగొట్టాయి. గతంలో కంటే ఎక్కువ మంది ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంతో పాఠశాలల్లో సంబురాలు అంబరాన్నంటాయి.

హార్వెస్ట్ విజయదుందుభి

ప్రతిభ చూపిన విద్యార్థులతో హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం

నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో నూరుశాతం ఫలితాలతో పాటు అత్యధిక మందికి అత్యధిక ఉత్తీర్ణతతో రాణించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. పీ అన్విదారెడ్డి 493 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వివరించారు. పార్థవి–488, ధాత్రిజ–487, పణ్వక్‌చౌదరి–486, ఆశ్రితా, సాయిఅక్షిత్–485, అనన్య–483, హర్షిత్, లక్షిత–481 మార్కులతో పాటు 450కి పైగా 58 మంది, 267 మంది నూరుశాతం ఫలితాలతో పాటు 400 మార్కులపైన 138 మంది సాధించినట్లు వివరించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

శ్రీచైతన్య జయకేతనం

ప్రతిభ చూపిన విద్యార్థులతో శ్రీచైతన్య మేనేజ్‌మెంట్ టీం

సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు టాప్ మార్కులతో సత్తా చాటినట్లు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టర్ సాయి గీతిక తెలిపారు. 500 మార్కులకు మనోన్మయి–491 మార్కులు, తన్మయి–483, నిఖిత–483, కీర్తి–481, వర్షిత్–480, సన్షిత–479 మార్కులు సాధించారు. 120 మందికి ఏ–1 గ్రేడులు, 450కి పైగా 30 మంది, నూరుశాతం ఫలితాలతో రాణించి ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. విజయాలను సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను ఏజీఎం చేతన్ మాధుర్, కృష్ణారావు, శర్మ, నాగప్రవీణ, సురేష్ తదితరులు అభినందించారు.

వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

వైరా టౌన్, మే 13: సీబీఎస్ఈ పది, పన్నెండు తరగతుల ఫలితాల్లో వైరా న్యూ లిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ పీ భూమేష్‌రావు అభినందించారు. 12వ తరగతి ఫలితాల్లో మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 65 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో, ఒక విద్యార్థి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 500 మార్కులకు గాను కుర్రా స్వాతి 482 మార్కులు (97 శాతం) సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కొప్పురావూరి తేజస్విని 95 శాతం, పిల్లలమర్రి జ్ఞానప్రద్యుమ్న 94 శాతం, బీరెల్లి వెంకటకృష్ణ 93 శాతం, వడ్డే శ్రీముఖి 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులకు గాను తేజ్‌చరణ్ 488 మార్కులతో 98 శాతం, కే.ఈశ్వర్ 96 శాతం, భూక్యా ఠాగూర్ 95 శాతం, ఏ.హన్సిక 95 శాతం, వై తోషిని శ్రీలక్ష్మి 94 శాతం, టీ వివేక్‌నందు 94 శాతం, బీ సాయిచరిత 94శాతం, టీ కీర్తన, జీ స్వేచ్ఛ, సీహెచ్ యజ్ఞ త్రివేణి, చావా సాయికృష్ణ 92 శాతం, యు అక్షరసిరి, డీ ఉజ్వల్ చౌదరి, ఎ గౌతమ్‌కుమార్ 91శాతం, ఎస్.శ్రీజ, జే వివేక్, ఎ సాయి ఉజ్వల్ 90 శాతం సాధించినట్లు వివరించారు. విద్యార్థులను కరస్పాండెంట్ భూమేష్‌రావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, నర్సింహారావు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో న్యూ లిటిల్‌ఫ్లవర్స్ స్కూల్ బాధ్యులు

బ్లూమింగ్ మైండ్స్ ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న బ్లూమింగ్ మైండ్స్ టీం

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ పైడిమర్ల అశోక్‌రెడ్డి తెలిపారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని, ఎన్.జయశ్రీ–486, కె.రోహిత్–485, పి.పూజ–483, టి.వర్షిత–483, ఎ.రోహిత–478, బి.మహి–475 మార్కులతో రాణించారన్నారు. 455కిపైగా 11మంది, 446కిపైగా 13మంది, 437కిపైగా 15మంది సాధించినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళిక, అంకితభావం, క్రమశిక్షణ ఇలా ప్రతి అంశంలో విద్యార్థులను తీర్చిదిద్దడంతో అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను చైర్మన్ బి.సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డి.ప్రసాద్ అభినందించారు.

శ్రీవిద్యాస్ అభ్యాసన విజయభేరి

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీవిద్యాస్ అభ్యాసన బాధ్యులు

ఖమ్మం నగరంలోని శ్రీవిద్యాస్ అభ్యాసన స్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో విజయభేరి మోగించారని డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, గొల్లపూడి రాంప్రసాద్, ఎం.చైతన్యకృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన కార్తికారెడ్డి–426, రామానుజపార్థ–413, సుశాంత్–398, యోగేష్–386, మేఘచంద్ర–384, రవితేజ–377, సాయి శ్రీనాథ్–372, అబీద్–367, సాహతి–362 మార్కులతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. 80శాతం మంది విద్యార్థులు 75శాతంకిపైగా మార్కులు సాధించారన్నారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలతో సత్తాచాటారని తెలిపారు.